# పథకాలను సద్వినియోగం చేసుకోండి

- డీఆర్డీవో విజయలక్ష్మి
- కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

కడెం, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఐదు పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పెద్దబెల్లాల్, చిన్నబె ల్లాల్, చిట్యాల్, లక్ష్మీసాగర్ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లా డారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులను ప్రజలు సమర్పించుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు రమాదేవి, శ్రీకాంత్ యాదవ్, ఆర్క దివ్య, బానవత్ బేబి, తహసీ ల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, ఆర్ఐ లక్ష్మణ్, ఎస్ఐ రాజు, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

**సమస్యల పరిష్కరమే లక్ష్యం**

మామడ, జనవరి 4 : ప్రజా పాలనలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీకళ పేర్కొన్నారు. మండలంలోని ఆరెపెల్లి, గాయిద్‌పెల్లి, రాశిమెట్ల, తోటిగూడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో పాల్గొని ఆమె మట్లాడారు. సంక్షేమ పథకాల కోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్వ రాజ్ నవాజ్,ఎంపీవో గోవర్ధన్, ఆసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



బైంసాటౌన్ : అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్న డీఎల్పీవో, ఎంపీడీవో

**బైంసాలో..**

బైంసా, జనవరి 4 : బైంసాలోని ప్రజా పాలనలో భాగంగా గురువారం 10, 11, 23 వార్డులకు సంబంధిన వారి నుంచి దర ఖాస్తు లు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారు లు మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ నిరం తర ప్రక్రియ అని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**బైంసా మండలంలో..**

బైంసాటౌన్, జనవరి 4 : మండల పరిధి లోని కోతుల్‌గాం, చింతల్‌బోరి, మీర్జాపూర్, సిద్దూర్ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్ర మాన్ని సంబంధిత అధికారులు, నాయకులు ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టే ఆరు గ్యారంటీలపై ప్రజలకు వారు వివరించారు. దరఖాస్తు ఫారాలు నింపే విధానంపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీ డీవో గోపాలకృష్ణారెడ్డి, ఎంపీవో మోజమ్ హుస్సేన్, నాయకులు భూమేశ్ పాల్గొన్నారు.



ఖానాపూర్‌రూరల్ : మేడంపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ పరిమళ్ భౌమిక్

**పెంబిలో..**

పెంబి, జనవరి 4: మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ ఆరు గ్యారంటీల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ చెర్పూరి సుధాకర్ ఏపీఎం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, జనవరి 4 : మండలంలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ కార్య క్రమం కొనసాగుతుంది. కాగా ఎర్రగుంట, మున్యాల గ్రామాల్లో గురువారం అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఎండీ జాకీర్,ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు.

**తానూర్‌లో..**

తానూర్, జనవరి 4 : తానూర్‌తోపాటు మండలంలోని నంద్‌గావ్, సింగన్‌గావ్, దౌల తాబాద్ గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామస్తులు అభయహస్తం దరఖాస్తులను అధికారులకు అందజేశారు. సర్పంచ్‌లు తాడేవార్ విఠల్, అబ్దుల్‌గనీ, సత్యనారాయణ్‌పటేల్, శ్యామల తహసీల్దార్ లింగామూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీవో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యద ర్శులు, జాలంసింగ్, మొసీన్, స్వాతి, లక్ష్మణ్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, జనవరి 4 : ఖానా పూర్ మండలం మేడంపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. తహసీ ల్దార్ పరిమళ్ భౌమిక్ పాల్గొన్నారు. అడవి సారంగపూర్‌లో ప్రత్యేక అధికారి, మల్లి ఖార్జు న్, ఎంపీవో చంద్రశేఖర్ దరఖాస్తులను స్వీక రించారు. సర్పంచ్‌లు గూగ్లావత్ రాజేందర్, మడావి జంగు, తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్ : ఎర్రగుంటలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు



ఆరెపెల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఖానాపూర్ టౌన్, జనవరి 4 : ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. గురువారం తహసీల్ కార్యాల యంలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లడుతూ ప్రజాపాలన ద్వారా ప్రజా సమస్యలను పరి ష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజ లకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నేరవేర్చేం దుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారులు అందుబాటులో ఉండి ప్రజా స మస్యలను పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ పరిమాళ్ భౌమిక్, మాజీ ఎమ్మె ల్యే అజ్మీరా రేఖానాయక్, నాయకులు దొని కెని దయానంద్, పుప్పాల శంకర్, నిమ్మల రమేశ్, యుసుఫ్ ఖాన్, గంగనర్సయ్య, పాలంపెల్లి సచిన్, సలీంఖాన్, తిలక్‌రావు తది తరులున్నారు.

**ఆలయంలో ఎమ్మెల్యే పూజలు**

ఖానాపూర్, జనవరి 4: ఖానాపూర్ పట్ట ణంలోని శ్రీకాలభైరవ ఆలయంలో గురు వారం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు వైభ వంగా జరిగాయి. అర్చకులు విష్ణుభట్ల కీర్తి రాఘవశర్మ, రాజశేఖరశర్మ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో పాటు పలు వురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. పలు కాలనీల నుంచి మహి ళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో అభివృద్ధి చేసుకుందాం

నిర్మల్ టౌన్, జనవరి 4 : ఉద్యోగులంద రూ సమిష్టిగా కృషి చేసి నిర్మల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలె క్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మేవా ముస్లిం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కిశోర్‌కు మార్, డీఆర్వో లోకేశ్‌తో వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అధ్యక్షులు అజర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఖాలిక్ అహ్మద్, సయ్యద్ నాయక్, ఫెరోజ్, జయకర్ పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, జనవరి 4 : వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు రమేశ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్‌లోని డాక్టర్స్ లేన్‌లోని రమేశ్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ దవాఖానలో శుక్రవారం స్పెషల్ కార్డియాక్ ప్యాకెజ్ సేవలను అందు బాటులోకి తీసుకొచ్చామని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**ఉపాధ్యాయులకు సన్మానం**

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 4 : బయోసైన్స్ విభాగంలో పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులను జిల్లా తెలంగాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, నాయకులు సన్మానించారు. బయోసైన్స్ ఫోరం అధ్య క్షుడు ఆర్ సత్యం, కార్యదర్శి సుష్మారాణి, అసోసియేట్ అధ్యక్షుడు గంగ సురేశ్, మోహన్‌రావు, మిట్టపల్లి నర్సయ్య, కోశాధి కారి సుదర్శన్, బయోలజీ, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



క్యాంపు కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, జనవరి 4 : నిర్మల్ జిల్లా ముథో ల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాల యాన్ని గురువారం ఎమ్మెల్యే పవార్ రామా రావు పటేల్ ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ను యువకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, ముథోల్ బీజేపీ మండల శాఖ ఇన్‌చార్జి రమేశ్ పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే చర్యలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న

ఖానాపూర్ టౌన్, జనవరి 4 : శుక్రవారం మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం జరుగనున్న నేపథ్యంలో పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ గంగన్న అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ ఎస్ బీఫాంపై గెలిచి పార్టీ నియ మాలకు వ్యతి రేకంగా పనిచేస్తే వారిపై అధిష్టానం కఠిన చర్య లు తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్య క్రమంలో కల్వకుంట్ల నారాయణ, శనిగారపు శ్రావణ్, పాల సంతోష్, కొక్కుల ప్రదీప్, గోవింద్, వాల్‌సింగ్, నరేందర్, కారింగుల సుమన్, పుప్పాల మురళి తదితరులున్నారు.

**పథకాలను వినియోగించుకోవాలి**

కడెం, జనవరి 4 : ప్రజలు కేంద్ర ప్రభు త్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాల ని డీఆర్డీవో విజయలక్ష్మి సూచించారు. బుధ వారం వికాసత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా పెద్దబెల్లాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లా డారు. ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. తహసీ ల్దార్ రాజేశ్వరి, సర్పంచ్ రమాదేవి, ఎస్‌బీ ఐ, టీజీబీ బ్యాంక్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**దరఖాస్తు చేసుకోవాలి**

నిర్మల్ టౌన్, జనవరి 4 : జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధి కారి రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్, డిగ్రీ, సాధా రణ వృత్తి కోర్సులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ప్రజా పాలనను వినియోగించుకోవాలి**

ముథోల్, జనవరి 4 : అర్హత గల ప్రతి ఒక్కరూ ప్రజా పాలనను వినియోగించుకో వాలని ఎంపీడీవో సురేశ్ బాబు అన్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తు ప్రక్రియకు ఈ నెల 6 వరకు సమయం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు గ్రామపంచాయతీలో లేదా మండల పరిషత్ కార్యాలయంలో అందజే యాలని కోరారు. సందేహాలు ఉంటే నివృ త్తి చేస్తామని తెలిపారు.

**నామినీ వివరాల సేకరణ**

సోన్, జనవరి 4 : సోన్ మండలం గంజాల్ గ్రామంలోని పడాల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఏఈవో రజినీ వారి ఇంటికెళ్లి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమం లో సందుగారి లావణ్య నవీన్, వార్డు సభ్యులు నాగరాజు, తదితరులున్నారు.

**సైక్లింగ్ విద్యార్థినికి సాయం**

నిర్మల్ టౌన్, జనవరి 4 : దస్తురాబాద్ మండలం దేవునిగూడెంకు గ్రామానికి చెందిన మౌనిక జాతీయ సైక్లింగ్ పోటీలకు ఎంపికైది. నిర్మల్ పట్టణానికి చెందిన ఖానా పూర్ ఉపాధ్యాయులు వాల్గొట్ కిషన్ రూ. 10వేల సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక ప్రభుత్వ విద్యా సంస్థలో చదువుతూ 25వ జాతీయ స్థాయి రోడ్డు సైక్లింగ్ పోటీలకు ఎంపికైంది.

**ఉల్లికోడు నివారణకు చర్యలు**

కుంటాల, జనవరి, 4 : వరి నారుమడి యాసంగిలో ఉల్లికోడు నివారణకు నారు మడిలో 1 కేజీ 3 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలని ఏఈవో గణేశ్ సూచించారు. దీని వల్ల కాండం తొల్చు పురుగును నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం వరి నారులో తీవ్రమైన తేమ శాతం ఉండడం వల్ల పసుపు రంగులోకి మారుతుండడం గమనించామని తెలిపారు. దీని నివారణకు 13.0.45 ఫార్ములా, ట్రై సైక్లో జోసిన్ 15 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలని సూచించారు. గురువారం విట్టాపూర్ గ్రామంలోని ఒక రైతు వరి నారును ఆయన పరిశీలించారు.

# ఇంటింటికీ రాములోరి అక్షింతలు

బైంసా, జనవరి 4 : రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను గురువారం గడప గడప కు వితరణ చేశారు. అక్షింతల శోభాయాత్ర కిసాన్ గలీలోని మహాదేవ్ మందిరం నుంచి ప్రారంభమైంది. 14వ వార్డులో కొనసాగింది. ఇందులో గల్లీ వాసులు తదితరులు ఉన్నారు.

**సోన్‌లో..**

సోన్, జనవరి 4 : ఆయా గ్రామాల్లో రాములోరి అక్షింతలను పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో వెళ్లి రాము లోరి అక్షింతలను స్వీకరించారు. గ్రామ సర్పం చ్ కొప్పుల గంగయ్య, వీడీసీ అధ్య క్షుడు వీ గంగయ్య, మాజీ సర్పంచ్ నాగ భూషణ్, వీడీసీ సభ్యులు చంద్రగౌడ్ ఉన్నారు.



బైంసా : అక్షింతలను అందజేస్తున్న ప్రతినిధులు

**నిర్మల్‌లో..**

నిర్మల్ టౌన్, జనవరి 4 : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు నిర్మల్‌లోని పూజలు నిర్వహించారు. కాల్వగడ్డ, రథాల గుడి, తదితర కాలనీలో హనుమాన్ ఆలయాల వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, అర్జున్, గవాస్కర్, మహేశ్, రాజేందర్, రమేశ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

## అక్రమాల నిరోధానికి చర్యలు

నిర్మల్ టౌన్, జనవరి 4 : రాబో యే పార్ల మెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్మల్ జిల్లాలో మద్యం, డబ్బు, ఇతర వస్తువుల పంపిణీ నియంత్రించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించుకో వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొ న్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఇంటిలెజెన్స్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లా కమిటీలో రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ రంగంలో ఉన్న వారి కి చోటు కల్పిస్తామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో జిల్లాలో మద్యం, డబ్బు, ఇతర వస్తువుల రవాణాపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ కమిటీని మరింత పటిష్టం చేస్తామని తెలి పారు. అడిషనల్ కలెక్టర్ కిశోర్‌కుమార్, అడిషనల్ ఎస్పీ వీరన్న, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.



సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

## పెండింగ్ వేతనాలందే వరకూ పోరాటం



మాట్లాడుతున్న సురేశ్‌కుమార్

నిర్మల్ టౌన్, జనవరి 4 : మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ప్రభుత్వం చెల్లించే వరకు విధుల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో భాగంగా రెండో రోజు గురువారం సందర్శించి మద్దతు పలికారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు కిషన్ కుమార్, శ్రీనివాసాచారి, ఎస్ ఎన్ రెడ్డి, ప్రభాకర్, రవి, సంతోష్, బాబు రావు, మల్లేశ్, ముత్యం, కృష్ణ, పెద్ద రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

**సీఐటీయూలో చేరిక**

బైంసా, జనవరి 4 : బైంసాలోని పలు వురు అంగన్‌వాడీ టీచర్లు గురువారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మె న సురేశ్ ఆధ్వర్యంలో పలువురు అంగన్ వాడీ టీచర్లు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మె న సురేశ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమ స్యలపై నిరంతరం పోరాటాలు చేస్తు న్నామని ఇప్పటికే అంగన్‌వాడీ మినీ టీచ ర్లు, మెన్ టీచర్ల సమ్మెతో అప్‌గ్రేడ్ చేసేలా కృషి చేశామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో జయశ్రీ, శైలజ, రేఖ, సవిత, అరు ణ, సంధ్యారాణి, పద్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఎంపిక**

నిర్మల్ టౌన్, జనవరి 4 : అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నిర్మల్ జిల్లాకు చెందిన సంస్కృత భాషా ప్రచార సమితి అధ్యక్షుడు కవి వెంకట్ ఎంపికయ్యారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు తూర్పు గోదా వరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహిం చే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పద్య కవికి అనుమతినిస్తూ మహాసభల నిర్వాహకులు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన తెలుగు భాషా పండితులు, కవులు హాజర వుతారని పేర్కొన్నారు.

## సోమర్‌పేట్‌కు బస్సు సౌకర్యం ప్రారంభం

ఖానాపూర్ రూరల్, జనవరి 4 : ఖానాపూర్ మండలం సోమర్ పేట్ గ్రామంలో గురువారం సర్పంచ్ కొడారి గోపాల్ బస్సును ప్రారంభించారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నది. ఈ సౌక ర్యా ర్థం బస్సు సేవలను ప్రారంభించారు. వైస్ ఎంపీపీ వాల్ సింగ్, రాజేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్ కొడారి గోపాల్

## బదిలీపై వెళ్తున్న ఎస్పీకి వీడ్కోలు



ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు వీడ్కోలు పలుకుతున్న జిల్లా పోలీసులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 4 : ప్రభు త్వం చేపట్టిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగం గా నిర్మల్ జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్‌కుమార్ ఎల్బీనగర్ డీసీపీగా బదిలీ అయ్యారు. కాగా గురువారం జిల్లా పోలీసులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పూలతో అందంగా అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఎస్పీని ఆహ్వానించారు. వాహ నానికి తాడు కట్టి లాగి వీడ్కోలు పలికారు.

**ఘన సన్మానం**

నిర్మల్ అర్బన్, జనవరి 4 : ఎల్‌బీ నగర్‌కు డీసీపీగా బదిలీపై వెళ్తున్న ప్రవీణ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో పలువురు శాలువా తో సన్మానించారు. పాకాల రాంచందర్ పట్టణ మహిళా ఎస్ఐలు, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది కలిశారు.

## ఇంటి వద్ద చదువుకునేలా చూడాలి

సోన్, జనవరి 4 : పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునేలా చూడాలని ప్రధానోపా ధ్యాయుడు గజ్జారాం పేర్కొన్నారు. గురు వారం నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయు లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024. NT-319403-AII

CHANGE OF NAME

★ I, MOHAMMAD MISBHAUDDIN, S/O. MOHAMMAD KHAJA AZEEMUDDIN. (Old name) R/o. H.No. 1-91. Sub-station road, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as MD MISBAUDDIN S/O AZEEMUDDIN KHAJA (New Name). NTK-317325

CHANGE OF NAME

★ I, CHENNA SRINIVAS RAO, S/O. CHENNA MONDAIAH. (Old name) R/o. H.No. 1-304/1, Hanuman Basthi, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as CHENNA SRINIVAS S/O MONDAIAH (New Name). NTK-317327

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677